# అవార్డు మరింత బాధ్యతలు పెంచింది...

- మల్దకల్ మండల ఇంచార్జ్ తహసిల్దార్ ఝాన్సీ రాణి



**అక్షర వేదం/మల్దకల్ ప్రతినిధి ఆగస్ట్ 17:** మల్దకల్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఝాన్సీ రాణి ఉత్తమ అధికారిగా ఎంపిక కావడం పట్ల తనకు మరింత బాధ్యత పెంచిందని వారు తెలిపారు. శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఢిల్లీలో సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , విజయుడు, జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు సమక్షంలో జితేందర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు

# వేలాల గట్టు మల్లన్న శ్రావణమాసం బోనాలు పట్నాలు సమర్పణ





**అక్షర వేదం/జైపూర్ మంచిర్యాల్ జిల్లా ఆగస్టు 17:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గట్టు మల్లన్న స్వామి టెంపుల్ కు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ స్థల పురాణం ప్రకారం ఇక్కడ పాండవులు సంచరించారని గుట్టపైన ఆరు అడుగుల వెడల్పుతో భీముని అడుగు కూడా ఉంటుంది. పిల్లలు లేనివారు గుట్టపైన సీతమ్మ కొల్లు గుంటలో నీరు తాగితే పిల్లలు పుడతారని భక్తుల నమ్మకం. శ్రావణమాసం చివరి ఆదివారం మల్లన్నకు ఇష్టమైన ఆదివారం పురస్కరించుకొని గుట్ట పైన వెలసిన గట్టు మల్లన్న స్వామి వారికి ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటూ బోనాలు పట్నాలు సమర్పించుకోవడం జరుగుతుంది ఇక్కడి వచ్చిన భక్తులకు శివసత్తుల పూనకాలతో కోరుకున్న కోరికలు నెరవేర్చుతాయని భక్తుల ప్రాగాడ నమ్మకం

# నీల్వాయి పోలీస్ స్టేషన్ ఎస్సై సురేష్‌పై సస్పెన్షన్ వేటు



**అక్షర వేదం/నీల్వాయి ఆగస్టు 17:** మంచిర్యాల జిల్లా నీల్వాయి పోలీస్ స్టేషన్ ఎస్సై ఈ.సురేష్ పై సస్పెన్షన్ వేటు పడింది. భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదంలో జోక్యం చేసుకున్న ఆయన,బాధితుడిని లంచం కోరినట్లు ఆరోపణలు వచ్చాయి. లంచం ఇవ్వలేదనే కారణంతో బాధితుడిని చితిక బాధలంతో బాధితుడు అల్గం కిష్టయ్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు దర్యాప్తు జరిపి,ఆరోపణలు నిజమని నిర్ధారించడంతో ఎస్సై సురేషన్ను సస్పెండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. నెల రోజుల క్రితమే నీల్వాయి పోలీస్ స్టేషన్కి బదిలీ అయిన సురేష్,వివిధ అనవసర విషయాల్లో జోక్యం చేసుకోవడంతో పాటు పలువురిని చితకబాదినట్లు బాధితులు తెలపడంతో ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

# బిఎస్సిపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్/దిల్ సుఖ్ నగర్: ఆగస్టు 15:** భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఇన్‌చార్జ్ వర్ధమాన్ సంతోష్ నాయుడు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సంతోష్ నాయుడు మాట్లాడుతూ దేశ స్వాతంత్రంలో అసువులు వాసిన ఎందరో మహానుభావులందరికీ నివాళు లర్పించారు వారి ఆశయ సాధనలో భారత దేశ పౌరుల హక్కులు కాపాడడం, దేశంలో, రాష్ట్రంలో ప్రజల మన్ననలు పొంది భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించేలా కృషి చేయాలని నగర, మండలాలు, గ్రామాలలో భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ గర్వించేలా ప్రజాసేవలో నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని, భవిష్యత్తులో జరిగే ఎలాంటి ఎన్నికల సంగ్రహమైన భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర నాయకులు వివిధ ఏరియాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి: మల్కాజ్గిరి ఏసిపి చక్రపాణి




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి:ఆగస్టు 17:** గణపతి నవరాత్రుల ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మల్కాజ్గిరి డివిజన్ ఏసిపి చక్రపాణి అన్నారు. ఆదివారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మల్కాజ్గిరి డివిజన్ వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. మండపాలు ఏర్పాటు చేసేవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. మండపాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వారు అన్ని ఏర్పాట్లు చేస్తారని నిర్వాహకులు తమకు సహకరించాలని ఈ సందర్భంగా ఏసీపీ చక్రపాణి కోరారు. ఈ సమావేశంలో మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి, ఉప్పల్ సీఐ భాస్కర్, ఘట్కేసర్ సీఐ బాలస్వామి, నాచారం సీఐ రుద్ర కుమార్, పోచారం సీఐ రవి వర్మ, ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ఐ లు వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకి సకాలంలో ఎరువులు ఇవ్వాలని ధర్నా చేసినందుకు బిఆర్‌స్ శ్రేణులపైన అన్యాయంగా కేసులు పెట్టి నోటిస్‌లు ఇచ్చిన కోటపల్లి పోలీస్



**అక్షర వేదం/కోటపల్లి మంచిర్యాల జిల్లా ఆగస్టు 17:** చెన్నూర్ నియోజకవర్గం కోటపల్లి మండలంలో రైతులకు సకాలంలో ఎరువులు యూరియా అందించాలని, అలాగే ప్రజా సమస్య లపై ప్రభుత్వాన్ని ప్రశ్నించి, ధర్నా చేసినందుకు గాను, ఈ రేవంత్ సర్కార్ కర్కశంగా, అన్యాయం గా, అధికార దాహం తో, బి ఆర్ స్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ నాయకులు డా.రాజా రమేష్, సాంబగౌడ్,చెన్నూర్ మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి, మాజీ ఎంపీపీ మంత్రి బాపు, కోటపల్లి మండల యూత్ అధ్యక్షులు మారిశెట్టి విద్యాసాగర్, కొట్టె నారాయణ,మాజీ కౌన్సిలర్ రెవెల్లి మహేష్,మహిళ నాయకురాలు భోగ భారతి ల పై కేసులు పెట్టి నోటీసు అందజేయడంజరిగింది.ఈ ప్రభుత్వ ము అన్యాయం గా ఇంకెన్ని కేసులు పెట్టిన భరిస్తాం కానీ.ప్రతిపక్షం గా, ప్రజాగొంతుగా, ప్రజా సమస్యల పైన తప్పకుండ పోరాటం చేస్తూనే ఉంటాం.


# సింగరేణి సిఎండిని కలిసిన గిరిజన ఉద్యోగుల నూతన కమిటీ



**అక్షర వేదం/జైపూర్, మంచిర్యాల జిల్లా ఆగస్టు 17:** సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన సెంట్రల్ కమిటీ సభ్యులు సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం, డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పోట్రు తదితరులను మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అధ్యక్షుడు ధరావత్ పంతుల, జనరల్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఇటీవల జరిగిన ఎన్నికల ప్రక్రియను వివరించి, రోస్టర్ వెరిఫికేషన్, ప్రమోషన్ పాలసీ వంటి గిరిజన ఉద్యోగుల సమస్యలు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని చర్చించారు. వాటి పరిష్కారానికి ప్రత్యేక రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.సిఎం డి బలరాం, డైరెక్టర్ గౌతమ్ పోట్రు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ, గిరిజన ఉద్యోగుల న్యాయపూరితమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. జనరల్ మేనేజర్లు, లైజాన్ సెల్ అధికారులు కూడా పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఆంగోత్ భాస్కరరావు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మోకాళ్ల తిరుమలరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ దశరథ్, వైస్ ప్రెసిడెంట్ భూక్య వెంకట్రామ్, డిప్యూటీ జి.ఎస్. బి.కృష్ణ, జాయింట్ సెక్రటరీ ఏ.ఉపేందర్, ఇల్లందు ఏరియా ప్రెసిడెంట్ బి.కిషన్, కొత్తగూడెం ఏరియా సెక్రటరీ హీరోలాల్, మణుగూరు ఏరియా లైజాన్ ఆఫీసర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు. గిరిజన ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భారీ వర్షాలతో ఎల్లంపెల్లి గేట్లు ఎత్తడం వలన గోదావరి తీర ప్రాంతం జాగ్రత్తగా ఉండాలి





**అక్షర వేదం/జైపూర్ మంచిర్యాల జిల్లా ఆగస్టు 17:** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎల్లంపెల్లి గేట్లు ఎత్తడం వలన గోదావరి నది ఉదృతంగా ప్రవహిస్తున్నందువలన ఈరోజు 17.08.2025 రోజున ఉదయం మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు ఇందారం గ్రామ పంచాయతీ శివారులోని గోదావరి నదిని సందర్శించి,మత్స్యకారులు, గ్రామ ప్రజలు ట్రాక్టర్లు అటువైపు వెళ్లకుండా రోడ్డును మూసివేయించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎగువన ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తినందున వరదనీరు పెద్ద ఎత్తున వస్తున్నందున జైపూర్ మండలంలోని గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు గోదావరి వైపు వెళ్లకుండా, పశువులను కూడా వెళ్లనీయకుండా చూడాలని, ఇంకా రెండు మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని గ్రామ పంచాయతీలలో అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి సుమన్ సిబ్బంది ఉన్నారు.

# భారీ వర్షాలకు క్రుంగిపోయిన రోడ్డు ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ సహకారంతో రోడ్డుకి మరమ్మత్తులు చేయించి తిరిగి రవాణాకు ప్రజలకు అందుబాటులో ..



**అక్షర వేదం/మరిపెడ :-ఆగష్టు 17:** గత వర్షాల కారణంగా గిరిపురం నుండి ఎల్లంపేట వెళ్లే ప్రధాన రహదారి కృంగిపోవడం జరిగింది. ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగు తున్నాయి. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర శాసన ఉపసభాపతి డాక్టర్ రామచంద్రనాయక్ ముందడుగు వేశారు. అలాగే ఆయన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే హోదాలో స్థానిక అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు. ఆయన చొరవతో రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే ప్రారంభమయ్యాయి. మరమ్మత్తు కార్యక్రమంలో మరిపెడ మండల నాయకులు కూడా చురుకుగా విధులు నిర్వర్తించారు.ముఖ్యంగా పెండ్లి రఘువీరారెడ్డి సహకారాన్ని అందించారు.గ్రామస్థుల సమస్యలను ప్రత్యక్షంగా విని, వాటి పరిష్కార దిశగా చర్యలు సూచించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాలుపంచుకుని సహకారం అందించారు.గిరిపురం గ్రామ ప్రజలు తమ సమస్యను సీరియస్ గా తీసుకుని పరిష్కరించినందుకు శాసన ఉపసభాపతికి ధన్యవాదాలు తెలిపారు. ఆయన నాయకత్వంలో త్వరగా పనిచేయడం ప్రజల్లో హర్షం కలిగించింది. ఈ మరమ్మత్తులు తాత్కాలికంగానే కాకుండా భవిష్యత్తులో స్థిరత్వం కలిగిన రీతిలో చేయాలని నిర్ణయించారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పల్లకిలో వస్తున్న చిన్ని కృష్ణయ్య
- ప్రబోధ సేవా సమితి వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**అక్షర వేదం/హైదరాబాద్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది ప్రబోధ సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు త్రైత సిద్ధాంతం వారు కమిటీ సభ్యులు వి మధు ఆంజనేయులు వినోద్ కుమార్ కళావతి మౌనిక మోహన్ బంధుమిత్రులు గ్రామ పెద్దలు యువకులు అందరూ పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేశారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ క్రీస్తు పూర్వము 3,228 సం" జూలై నెల 19న బహుళాష్టమి దినమున జన్మించాడు ఇప్పటికీ 5253 సంవత్సరంలు. శ్రీకృష్ణుడు భూమి మీద పుట్టారు శ్రీకృష్ణుని జన్మలో కూడా గొప్ప జ్ఞానం ఇమిడి ఉన్నదని శ్రీకృష్ణ పరమాత్మ యొక్క ర్యాలీలో చిన్నారులతో కోలాటాలు చిన్నారుల దాటాలు ఇలా ఎన్నో రకములుగా వేషధారులు చేస్తూ





ఊరి ప్రజలతో ఎంతో గొప్పగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శ్రీకృష్ణుని నిజ భావమును గుర్తు చేసుకుంటూ భగవద్గీత శ్లోకములతో ఎంతో వైభవంగా నిర్వహిస్తూ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పూర్తి చేయడం జరిగింది

